ప్రజాశక్తి

గురువారం 19 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

జగన్ పర్యటనకు భారీ సమీకరణ

- పలు నియోజకవర్గాల నుండి తరలివచ్చి శ్రేణులు
- ఏడుగంటల పాటు కొనసాగిన ప్రదర్శన
- గుంటూరు నుంచి రెంటపాళ్ల వరకు జగన్ అభివాదం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి అధినేత జగన్ పర్యటనకు పోలీసులు పలు ఆంక్షలు విధించినా ఆయన పర్యటన విజయవంతంగా ముగిసింది. అధికారుల అంచనాలకు మించి ప్రజలు, వైసిపి అభిమానులు తరలి రావడంతో సత్తెనపల్లిలో రోడ్డు కిక్కిరిసి తొక్కిసలాట జరిగింది. రెండు గంటల్లో ముగియాల్సిన పర్యటన ఆంక్షల వల్ల 7 గంటల పాటు కొనసాగింది. ఉదయం 9.30 గంటలకు తాడేపల్లిలో బయలుదేరిన జగన్ 10.30 గంటలకు గుంటూరు చేరుకున్నారు. గుంటూరు నుంచి గంటలో రెంటపాళ్ల వెళ్లాల్సిన ఆయన సాయంత్రం 5 గంటలకు చేరారు. దారిపొడవునా వైసిపిశ్రేణులు తరలి రావడంతో వారికి అభివాదం చేస్తూ జగన్ వెళ్లారు. సాయంత్రం 6 గంటలకు వరకు రెంటపాళ్లలోనే ఉన్నారు.

గతేడాది జూన్ 9న మృతి చెందిన వైసిపి కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2లో

కౌల్దార్ల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

సిపిఎం, రైతు, ప్రజా సంఘాల నిరసనలు - ధర కోసం పోరాడదామని పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలో నిరసన తెలుపుతున్న సిపిఎం శ్రేణులు

నాదెండ్ల మండలం రామపురం కాలనీలో నస్యం ఆదినారాయణ, తూబాడు గ్రామంలో చిరుబోయిన గోపాలరావు, ఈపూరు మండలం కొచ్చర్లలో బండి కొండయ్య అనే ముగ్గురు కౌలురైతుల ఆత్మహత్యలు కచ్చితంగా ప్రభుత్వ హత్యలేనని సిపిఎం, రైతు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. రైతులు, కౌలురైతులను ఆత్మహత్యల వైపు నెట్టేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వాల తీరు, విధానాలకు వ్యతిరేకంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో, చిలకలూరిపేట పట్టణంలో, గుంటూరు జిల్లాలోని నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో బుధవారం ఆందోళనలు చేపట్టారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా నరసరావుపేటలోని మార్కెట్ యార్డు ఎదుట నిరసనలో సిపిఎం 1, 2వ పట్టణ కార్యదర్శులు షేక్. సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, సిపిఎం మండల కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ తమవి రైతు ప్రభుత్వాలని అధినేతలు చెబుతూనే మరోవైపు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని, పంటలకు మద్దతు ధరలు కల్పించకుండా అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తున్నారని అన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగినా 5 శాతం కూడా రాయితీలు ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. ఒకప్పుడు తిండిలేక ఆకలి చావులు సంభవించేవని, నేడు వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఇకనైనా కళ్లు తెరిసి పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగులో అత్యధిక మంది కౌల్దార్లయిన దృష్ట్యా వారికే వ్యవసాయ పథకాలు, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. దళారులకు కుమ్మక్కై అన్ని రకాల పంటల ధరలు పడిపోయేలా చేశారని, వీరిని ప్రభుత్వం నియంత్రించాలని కోరారు. నాయకులు కె.నాగేశ్వరరావు, కె.ఆంజనేయులు, ఖాజా, లక్ష్మారెడ్డి, సుభాష్ చంద్రబోస్, జిలాని మాలిక్, కుమారి, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రైతు సంఘాల సమన్వయ సమితి, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఇతర 2లో

సాగుకు సిద్ధమైన రైతులు

- వర్షం కోసం ఎదురుచూపులు
- గత నెలలో భారీ వర్షాలు
- 15 మండలాల్లో ఇబ్బందులు
- పత్తిసాగు పెరిగే అవకాశం

2లో

పుట్టింటికి బయలుదేరి చావు నోటికి

2వ పేజీ

- కుమార్తెతో కలిసి రైలుకింద పడి తల్లి ఆత్మహత్య
- చివరి క్షణంలో పక్కకు నెట్టడంతో కొడుకు సురక్షితం
- తొలిసారి ఆత్మహత్యాయత్నాన్ని నిలువరించిన రైల్వే సిబ్బంది

సింగయ్య మృతికి జగన్ కాన్వాయ్‌కు సంబంధం లేదు

ఆంక్షలు ఉల్లంఘనపై చర్యలు : ఐజి, ఎస్పీ

2లో



పుట్టింటికి బయలుదేరి చావు నోటికి

కుమార్తెతో కలిసి రైలుకింద పడి తల్లి ఆత్మహత్య

చివరి క్షణంలో పక్కకు నెట్టడంతో కొడుకు సురక్షితం

తొలిసారి ఆత్మహత్యాయత్నాన్ని నిలువరించిన రైల్వే సిబ్బంది

ప్రజాశక్తి - తెనాలి

రైలు ప్రమాదంలో బయటపడి పోలీసుల అదుపులో ఉన్న బాలుడు

కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుమారుడు, కుమార్తె సహా రైలు కిందపడి మహిళ ఆత్మహత్యకు పాల్పడ్డారు. చివరి నిమిషంలో కుమారుడిని పక్కకు తోసేయగా ప్రమాదంలో తల్లీకూతుళ్లు మృతి చెందారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం ఆరెమండ వద్ద బుధవారం జరిగిన ఘటనపై రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన మహిళ తన భర్త, ఆరేళ్ల కుమారుడు, ఆరు నెలల కుమార్తెతో కోయం బత్తూలో ఉంటున్నారు. అక్కడి నుండి కుమార్తె, కుమారుడితో బీహార్‌కు రైలులో బయలుదేరారు. రైలు బుధవారం విజయవాడ-చెన్నై రైలు మార్గంలో చుండూరు మండలం ఆరెమండ గేటు వద్దకు రాగా సిగ్నల్ వేయడంతో రైలు నిలిచింది. రైలు నుండి కిందికి దిగిన ఆమె, పిల్లలతో అదే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు పట్టాలపై పడుకున్నారు. గమనించిన గేట్‌మేన్, రైల్వే పనులు చేస్తున్న సిబ్బంది, ఆర్‌పిఎఫ్ అధికారులు వారిని పక్కకు లాగి రక్షించారు. తన భర్త మద్యానికి బానిసై వేధిస్తుండడంతో పుట్టింటికి వెళ్లిపోతున్నానని వారికి ఆ మహిళ తెలిపారు. పిల్లలను పోషించే స్తోమత లేక చనిపోదామని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. సిబ్బంది వారిని పట్టాలకు కొద్ది దూరంలో కూర్చోబెట్టి సపర్యలు చేసి వారి పనులలో వారు నిమగ్నమయ్యారు. కొద్దిసేపటికి మరో రైలు రావడంతో మహిళ ఒక్కసారిగా పిల్లలతో కలసి పట్టాలపైకి వెళ్లింది. చివరి క్షణంలో ఆమె కుమారుడిని పక్కకు నెట్టేయడంతో బతికిబయట పడ్డాడు. ఆమె, కుమార్తె అక్కడికక్కడే మృతి చెందారు. ఆరేళ్ల బాలుడు ఆర్‌పిఎఫ్ పోలీసుల సంరక్షణలో ఉన్నాడు. తెనాలి జీఆర్పీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీబస్సు ఏర్పాటుపై గ్రామస్తుల హర్షం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వడ్లమూడివారిపాలెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మాజీ రైల్వే బోర్డు మెంబర్ వడ్లమూడి శివరమయ్య మాట్లాడుతూ తమ గ్రామానికి బస్సు సర్వీసు లేకపోవడంతో ప్రయాణికులు ప్రయివేటు వాహనాలను ఆశ్రయించేవారని చార్జీల రూపంలో దోపిడీకి గురి కావడంతో పాటు ప్రమాదాలకు గురై అనేక గాయపడ్డారన్నారు.ఆర్టీసీ లో ప్రయాణం సురక్షితమన్నారు. తమ గ్రామానికి నరసరావుపేట నుండి వినుకొండ వెళ్లే బస్సు సర్వీసు ఏర్పాటుకు కషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు ఆర్టీసీ అధికారులకు కతజ్ఞతలు తెలిపారు.

పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ కన్నుమూత

ప్రజాశక్తి- తాడేపల్లి



దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పిడిఎం) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ క్రాంతి కుమార్ రెండు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో తాడేపల్లి పట్టణంలోని డోలాస్ నగర్‌లో కన్నుమూశారు. పేద దళిత కుటుంబంలో జన్మించిన క్రాంతి కుమార్ పేదలు ఎదు ర్కొంటున్న సమస్యలపై పనిచేశారు. అఖిలభారత ప్రజా ప్రతిఘటనవేదిక (ఏ ఐ పి ఆర్ ఎఫ్) కృష్ణాజిల్లా కార్యదర్శగా, 2000 సంవత్సరం నుండి 2004 వరకు పనిచేశారు, 2005లో కామ్రేడ్స్ భగత్ సింగ్ , రాజగురు, సుఖదేవులు, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి స్ఫూర్తితో ఏర్పడ్డ పిడిఎంలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు, 2024 నుండి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆనా రోగ్యం పాలై తాను విజయవాడలో తయారు చేస్తున్న కుటీర చెప్పుల ఉత్పత్తి కేంద్రాన్ని నీలుపుదల చేసి, కొంతకాలం ఖాళీగా ఉండి, తిరిగి మరల సంఘ నిర్మాణంలో భాగంగా చెప్పుల తయారీలో పాల్గొనడంతో అనారోగ్య సమస్య తీవ్రతరమై మృతి చెందారు. క్రాంతి కుమార్ మతికి పలువురు పిడిఎం నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు. ఈనెల 21వ తేదీ విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఉదయం 10 గంటలకు సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సాగుకు సిద్ధమైన రైతులు

వర్షం కోసం ఎదురుచూపులు

గత నెలలో భారీ వర్షాలు

15 మండలాల్లో ఇబ్బందులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు సన్నద్ధమైన రైతులు భూములను సేద్యానికి సిద్ధం చేశారు. దుక్కిదున్ని సాగుకు ఉద్యుక్తులవుతున్నారు. ఈ ఏడాది మే నెలలో విస్తారంగా వర్షాలు కురవగా జూన్‌లో పూర్తిగా మందగించాయి. కేవలం మూడు మండలాల్లోనే అవసరానికి మించి వర్షం కురిసింది. మిగతా చోట్ల సాధారణం కంటే తక్కువ వర్షం కురవడం వల్ల రైతులు విత్తనాలు నాటేందుకు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. డెల్టాలో వెద సాగుకు సన్నద్ధమైన రైతులు ఇంకా పూర్తి స్థాయిలో ముందుకు రావడం లేదు. ఈ ఏడాది మేలోనే నైరుతి రుతుపవనాలు వచ్చాయన్న ఆశతో రైతుల్లో సాగుకు సానుకూలత కనిపించినా 20 రోజులుగా వర్షాల్లేక ఇబ్బందులు పడుతున్నారు.

గత నెల 29వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. గత నెలలో దాదాపు 31 రోజుల్లో 10 రోజులు వర్షాలు కురిశాయి. మేలో జిల్లా సగటు వర్షపాతం 62.2 మిల్లీ మీటర్లు కాగా రికార్డు స్థాయిలో 222.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జనవరి, ఫిబ్రవరి, మార్చిలో వర్షమే లేదు. ఏప్రిల్‌లో సగటు వర్షపాతం 12.6 కాగా 25.8 మిల్లీ మీటర్ల వర్షం పాతం నమోదైంది. జూన్‌లో 97.1 మిల్లీ మీటర్ల వర్షం కురుస్తుందని అంచనా కాగా ఇప్పటి వరకు 43.2 మిల్లీ మీటర్లే నమోదైంది. ఈ నెలలో కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల్లో ఇప్పటి అవసరం మేరకు వర్షాలు కురవగా 65 శాతం కంటే తక్కువ వర్షం కురిసిన ఏడు మండలాల్లో రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, మేడికొండూరు, పెదకాకాని, ఫిరంగిపురం, తాడికొండ, తెనాలి తదితర మండలాల్లో కనీస వర్షపాతం లేక వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. 60 శాతం లోపు వర్షం కురిసిన మండలాల్లో చేబ్రోలు, మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు మండలాలు ఉన్నాయి. మూడు మండలాల్లో అత్యధికంగా, నాలుగు మండలాల్లో అతి సాధారణ స్థాయిలో వర్షాలు నమోదు అయ్యాయి.

జూన్‌లో 15 మండలాల్లో వర్షం తక్కువగా నమోదు కావడం వల్ల ఈ ఏడాది సాగులో జాప్యం అనివార్యంగా కనిపిస్తోంది. మేలో భారీ వర్షాలు కురిసిన మండలాల్లో జ్యూట్, మినుము, పెసర, పిల్లిపెసర, నువ్వు, జొన్న పంటలను సాగు చేశారు. తెనాలి డివిజన్‌లోని ఎక్కువ మండలాల్లో చాలినంత వర్షం లేక పోవడం వల్ల రైతులు వెద పద్ధతిలో కూడా వరిసాగుకు ఇంకా పూర్తి స్థాయిలో సన్నద్ధత ప్రదరించడం లేదు. మరో వైపు ఖరీఫ్ ప్రణాళికను జిల్లా అధికారులు ఇంకా ఖరారు చేయలేదు. జిల్లాలో ఈ ఏడాది మిర్చి స్థానంలో పత్తి సాగు పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మిర్చి ధరలు పడిపోవడంతో పాటు పెట్టుబడి భారీగా పెరడంతో రైతులు పత్తి, మొక్కజొన్న, జొన్న పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.

కౌల్దార్ల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా నాయకులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, పురుగు మందులు, అధిక ధరలు తదితర అనేక కష్టనష్టాలను ఎదుర్కొని రైతులు పండిస్తే ఆ పంటలకు మద్దతు ధరలు కల్పించని ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. నల్లబర్లీ పొగాకు రైతులకు కనీసం పెట్టుబడి అయినా వచ్చే పరిస్థితి లేదన్నారు. పొగాకు కొనుగోలుకు కంపెనీలు ముందుకు రావడం లేదని, మార్క్‌ఫెడ్ ద్వారా కొంటామన్న ప్రభుత్వమూ చర్యలు చేపట్టలేదని, ఈ నేపథ్యంలో అప్పుల పాలైన రైతులు తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రైతుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రభుత్వం సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని కోరారు. నాయకులు టి.బాబురావు, ఎం.రాధాకృష్ణ, షేక్ సుభాని, సిహెచ్. నిర్మల, ఎం.భానుప్రసాద్, షేక్ గౌస్, బి.శ్రీనునాయక్, ఎ.మోహన్ పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో ప్రజాసంఘాల నిరసన

ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కౌలు రైతుల ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. పొగాకు, పొగాకు ఉత్పత్తులు ద్వారా ప్రభుత్వాలకు ఏడాదికి రూ.72,000 కోట్లు పన్నులు రూపంలో ఆదాయం వస్తుండగా రైతులు మాత్రం నష్టాలపాలవుతున్నారని చెప్పారు. పొగాకును కొనని కారణంగా ఈ ఏడాది ఇప్పటికే ఆరుగురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొంటామని రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులుగా చెబుతూ మోసం చేస్తోందని, దీన్ని అసరా చేసుకున్న కంపెనీలు అతితక్కువ ధరకు కొంటామంటూ రైతులను మరింతగా మోసం, దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు తొందరపడి పంటను తక్కువ ధరకు అమ్ముకోవద్దని, ఉద్యమాల ద్వారా సరైన ధరను సాధిద్దామని పిలుపునిచ్చారు. ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి, కౌలురైతులు అదనంగా రూ.30 వేలు ఖర్చు చేస్తుంటే ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇదే రైతు ఆత్మహత్యలకు కారణమవుతోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని నాణ్యతతో సంబంధం లేకుండా క్వింటాళ్‌కు రూ.12 వేలకు తగ్గకుండా కొనుగులు చేయాలన్నారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా రహదారులు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు ఆదినారాయణ, రత్తయ్య, సాల్మన్‌రాజు, పలు గ్రామాల రైతులు, కౌలురైతులు పాల్గొన్నారు.

జగన్ పర్యటనకు భారీ సమీకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడకుండానే ఫలితాలు వస్తున్న సమయంలోనే పోలీసులు వైసిపి వారిని వేధించడం ప్రారంభించారని ఆరోపించారు. ఇందులో భాగంగా నాగమల్లేశ్వరరావును తీవ్రంగా బెదిరించి భయపెట్టి గ్రామం విడిచి వెళ్లపోతే రౌడీషీట్ ఓపెన్ చేస్తానని సిఐ రాజేష్ బెదిరించడం వల్లే ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. కాల్చి చంపుతామని బెదిరించడం వల్ల పోలీసుల వేధింపులకు తాళలేక తన కుమారుడు ఆత్మహత్య చేసుకుంటే బెట్టింగులంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని నాగమల్లేశ్వరరావు తండ్రి వెంకటేశ్వర్లు జగన్‌కు వివరించారు. విగ్రహావిష్కరణ తరువాత నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. గుంటూరు నుంచి సత్తెనపల్లి వెళ్తుండగా పల్నాడు జిల్లా సరిహద్దు కొర్రపాడు వద్ద పోలీసులు ఉంచిన బ్యారికేడ్లను మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఆయన సోదరుడు అంబటి మురళీ తొలగించారు. ఈ సందర్భంగా పోలీసులతో రాంబాబు వాగ్వావాదానికి దిగారు.

ఇదిలా ఉండగా పోలీసులు ఆంక్షలు విధించడం వల్ల జగన్ పర్యటనను వైసిపి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని శ్రేణులను భారీగా సమీకరించారు. ప్రత్తిపాడు, చిలకలూరిపేట, గుంటూరు, తాడికొండ, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాల నుంచి భారీగా తరలివచ్చారు. మాజీ మంత్రి విడదల రజనీ, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలసిల రఘురాం, ఎంపి వై.వి.సుబ్బారెడ్డి, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నంబూరు శంకరరావు, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లాచ బ్రహ్మనాయుడు, నియోజకవర్గం సమన్వయకర్తలు నూరిఫాతిమా, డైమండ్ బాబు, బలసాని కిరణ్, గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

సింగయ్య మృతికి జగన్ కాన్వాయ్‌కు సంబంధం లేదు

ఆంక్షలు ఉల్లంఘనపై చర్యలు : ఐజి, ఎస్పీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అనుమతి లేకుండా, ఆంక్షలు ఉల్లంఘించి ప్రదర్శనలు చేసిన వైసిపి నేతలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ చెప్పారు. గుంటూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనకు వెళ్తుండగా ఏటుకూరు వద్ద ఒక టాటా సఫారీ వాహనం కాన్వాయ్‌ను అనురిస్తూ చీలి సింగయ్య అనే వ్యక్తిని ఢీకొందన్నారు. దీంతో అతను గాయపడి పుట్‌పాత్ పై పడి ఉండగా పోలీసులు 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని, చికిత్స పొందుతుండగానే ఆయన మృతి చెందాడని తెలిపారు. కాన్వాయ్ వెళ్తున్నప్పుడు జనంలో నుండి పూలు చల్లడానికి ముందుకు వచ్చి వెంగళాయపాలేనికి చెందిన చీలి సింగయ్య అనే వ్యక్తి కింద పడిపోగా, కాన్వాయ్‌కి 50 మీటర్ల ముందు వెళ్తున్న వాహనం అతని భుజంపై వెళ్లగా అతను తీవ్రంగా గాయపడ్డాడని, కొంతసేపు ఎవ్వరూ పట్టించుకోలేదని చెప్పారు. సింగయ్యను కానిస్టేబుల్ రాజశేఖర్, మరొకరు కలిసి ఆస్పత్రికి తరలించారన్నారు. సింగయ్య మృతికి జగన్ కాన్వాయ్ కారణం కాదన్నారు. సత్తెనపల్లి పర్యటనకు వెళ్లేందుకు కాన్వాయ్‌తో పాటు మూడు వాహనాలకే అనుమతులు ఇచ్చామని, కానీ సుమారు 30-35 వాహనాలు కూడా కాన్వాయ్‌లో వచ్చాయని చెప్పారు.

మాట్లాడుతున్న ఎస్పీ.. పక్కన ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకురాలిగా గద్దె అనంతలక్ష్మి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సత్తెనపల్లి నియోజక వర్గ టిడిపి సంస్థా గత ఎన్నికల పరిశీలకురాలిగా నరసరావుపేటకు చెందిన తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దె అనంత లక్ష్మి (కనుమూరి లక్ష్మి)ని నియ మిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కేంద్రం కార్యాలయం నుండి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గద్దె అనంతలక్ష్మి కుటుంబం టిడిపి ఆవిర్భావం నుండి నరసరావుపేట నియోజక వర్గంలో టిడిపి విస్తరణకు విశేష కృషి చేశారు. గతంలో కోడెల శివప్రసాదరావు, ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వం బలోపేతం చేయడం, మహిళా ఓటర్లను ప్రభావితం చేయడంలో కీలక భూమిక పోషించారు. ఆమె మాట్లాడుతూ తన నియామ కానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడకు, నియమించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు, మంత్రి లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్య క్షులు పల్లా శ్రీనివాసరావు హోం మంత్రి అనితకు కృత జ్ఞతలు తెలిపారు. లక్ష్మిని టిడిపి మహిళా నాయ కులు అభినందనలు తెలిపారు.

నదిలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - తాడేపల్లి

సీతానగరం వైపు కృష్ణా నదిలో రైలు బ్రిడ్జి సమీపంలో ఒకటో పిల్లర్ వద్ద గుర్తు తెలియని పురుషుని మృతదేహాన్ని తాడేపల్లి పోలీసులు కనుగొన్నారు. మృతుని వయసు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుందని తాడేపల్లి ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని మం గళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించినట్లు ఆయన చెప్పారు.

దస్తావేజులు పోయినవి

యామలకొండ అంజనాదేవి, భర్త: హనుమంతరావు అను నా తాలూకు ఆస్తికి సంబంధించిన నెం. 1940/1996రు గల లింకు దస్తావేజును ది. 10.06.2025వ తేదిన చిలకలూరిపేట పట్టణంలోని నా ఇంటి వద్ద నుంచి ఫోటోస్టాట్ తీయించు నిమిత్తం ఎన్ఆర్‌టి సెంటరు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. కావున దస్తావేజు దొరికిన వారు దయచేసి నాకు అందించగలరని మనవి.

చిరునామా:
యామలకొండ అంజనాదేవి,
భర్త: హనుమంతరావు, పండరీపురం,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

ప్రస్తుత చిరునామా:
డోర్ నెం. 1-2-236/13,ఎస్ఆర్ఎల్ కాలనీ,
రోడ్డు నెం.9, న్యూమారుతినగర్, కొత్తపేట,
సరూర్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా.
సెల్ నెం. 9390535565.

వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

యునైటెడ్ పీస్ కీపర్స్ ఫెడరల్ కౌన్సిల్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌ల భారత దేశ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్య అతిధిగా యూఎన్‌పికెఎఫ్‌సి గ్లోబల్ చైర్మన్ డాక్టర్ అభినీత చైచన హాజరై మంగళగిరి నగర పరిధిలోని ఎన్ఎస్ఆర్ ప్లాజాలు బుధవారం ప్రారంభించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 17 ప్రకారం శాంతి అభివృద్ధికి వివిధ సంస్థలతో కలిసి పని చేసే లక్ష్యంతో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ి గ్లోబల్ చైర్మన్ ముందుకు వచ్చారు. నేషనల్ డైరెక్టర్ ఫర్ యూన్‌పికెఫ్‌సి, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలి గ్లోబల్ చైర్మన్ రావూరి బాలరాజు ఆధ్వర్యంలో భారత దేశంలో ఈ కార్యక్రమాలు చేపట్టానున్నారు. థాయిలాండ్ నుంచి వచ్చిన గ్లోబల్ ప్రెసిడెంట్ డాక్టర్ అభినీత చైచన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ప్రతి ఒక్కరు పాటించాలనీ, అందరూ విధిగా మానవ సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. అలాగే ప్రపంచంలో ఉన్న 11 1 దేశాలలో నాసా గ్లోబల్ స్పేస్ లీడర్షిప్ ప్రోగ్రాం చిన్నపిల్లల దగ్గర నుండి కాలేజీ స్కూలు యూనివర్సిటీ వరకు ప్రతి ఒక్క స్టూడెంట్‌కి స్పేస్ లీడర్షిప్ యాక్సెస్ ఫర్ ఆల్ ప్రతి ఒక్కరూ స్పేస్ లీడర్ షిప్ ప్రోగ్రాంను వినియోగించుకొని సైన్స్ మీద స్పేస్ మీద అవగాహన పెంచు కోవాలని తెలి పారు. ఈ ట్రై నింగ్ క్యాంప్స్ ఇండియాలో బుధవారం నుంచి జరుగు తాయని గ్లోబల్ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రావూరి బాలరాజు యునైటెడ్ పీస్ కీపర్ ఫెడరల్ కౌన్సిల్ జాతీయ కార్యాలయం, ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్లోబల్ ప్రెసిడెంట్‌కు జాతీయ కార్యవర్గానికి, రాష్ట్ర కార్యవర్గాలకి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు నుంచి నాసా స్పేస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ గ్లోబల్ ఆస్సెస్ ఫర్ ఆల్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ దానిమీద స్కూల్ లెవెల్ కాలేజ్ లెవెల్ యూనివర్సిటీ లెవెల్ కాన్ఫరెన్స్ జరుపుతామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గం నేషనల్ డైరెక్టర్స్ మధుబాబు చిక్కులే, విజయలక్ష్మి రాజ్ , సిరిమల్లె నాగరాజు, నితిన్ చక్రవర్తి, బల్లబోయిన వల్లి పద్మ, కే సునీల్, మండే శామ్యూల్ , ఎం బ్రహ్మాచారి, వెంకట్రాం రెడ్డి, సంతోష్, రాష్ట్ర కార్యవర్గం పల్లె కలష్ణ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రోహిత్ రెడ్డి, ఆనంద్ కుమార్ మామిడి, సతీష్ కుమార్, కాగితాల స్వాతి, సిరిమల్లె సుజాత , ప్రసన్న , హరికృష్ణ, వి రామకృష్ణ పాల్గొన్నారు.

వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం ప్రారంభంలో బాలరాజు, ఇతరులు

IN THE COURT OF THE A.P.
CO-OPERATIVE TRIBUNAL
AT VIJAYAWADA
O.P. NO. 80/2024

Between :
The Kakatiya Mutually Aided Co-Operative Thrift and Credit Society Limited, Regd No. AMC/GNT/DCO/2001/532, Rep. by its Authorised Person, Kothapeta, Tenali, Guntur District. ..... Petitioner
AND
Pera Siva Gangadhara Rao, S/o Kotaiah, D.No. 7-7-2, Tadiboina Vari Street, GanganammaPet, Tenali, Guntur District - 522201. ..... Respondent

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 14-7-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 14-7-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

ఆటో, ద్విచక్ర వాహన ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

రోడ్డుపై ఎదురెదురుగా వెళుతున్న ఆటో ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘ టనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పేరేచర్ల రోడ్లోని లక్ష్మీ నరసింహ కాలనీ వద్ద బుధవారం జరిగింది. పల్నాడు జిల్లా మాచ వరానికి చెందిన జి గణేష్ ద్విచక్ర వాహ నంపై గుంటూరు నుండి సత్తనపల్లి వైపు వెళు తు న్నాడు. మేడికొండూరు నుండి గుంటూరు వైపు ప్రయాణికులతో వెళుతున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న జి గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వా సుపత్రికి తరలించారు. మేడికొండూరు పోలీసులు కేసునమోదు చేశారు.

గాయపడిన గణేష్

జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు

రాజధానిలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - తుళ్లూరు

సిఆర్‌డిఎ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ సౌజన్యంతో రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులోని సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలోని స్కిల్ హబ్ ప్రాంగణంలో బుధవారం జాబ్ మేళా జరిగింది. జాబ్ మేళాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆటోమొబైల్, ఫైనాన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలకు చెందిన 5 ప్రముఖ కంపెనీలైన వరుణ్ మోటార్స్, స్కిల్‌క్రాఫ్ట్ లిమిటెడ్, ఎంవి ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, కె ఎం వి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 400కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించగా 806 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 264 మంది అభ్యర్థులు హాజరు కాగా..పలువురు అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జాబ్ మేళాలో 110 మంది ఆఫర్ లెటర్లు అందుకోగా, 137 మంది అభ్యర్థులు తదుపరి రౌండ్లకు ఎంపికయ్యారు. రాజధాని అమరావతిలో పర్యటిస్తున్న ప్రపంచబ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ బృందం జాబ్ మేళాను పరిశీలించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులతో బృందంలోని సభ్యులు మాట్లాడి ఇంటర్వ్యూలు జరుగుతున్న తీరును పరిశీలించారు. స్కిల్ హబ్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను, రాజధాని యువత, మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను అధికారులు వారికి వివరించారు. ఏపి ఎస్ఎస్‌డిసి నైపుణ్య శిక్షణ అధికారి సాయి శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ అధికారి అరుణ కుమారి జాబ్ మేళా సమన్వయ బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్ఎసి అసిస్టెంట్ డైరెక్టర్ వి. నరసింహారావు, సిఆర్‌డిఎ బి. శ్రీనివాసరావు, సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్ జాబ్ మేళాను నిర్వహించారు.

దావా సమన్లు
మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం:154/2022

బిట్వీన్:
వింత శివ నాగ భూషణ రెడ్డి .... వాది
మరియు
అత్తోట సత్య శ్యామలా దేవి వగైరా ....ప్రతివాదులు
టు,
డి-2: చల్లా రూబెన్, తండ్రి.యర్రయ్య, నివాసం :డోర్ నెం.6-3-376, క్రిస్టియన్ పేట , సత్తెనపల్లి (టౌన్ & మం), గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:01-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-07-2025

పరిశా రవీంద్ర బాబు,
కటారి శ్రీనివాసరావు,
చిట్టా శారద,
వాది తరపు అడ్వకేట్స్, తెనాలి.
గుంటూరు జిల్లా. సెల్:9848356442.

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా & సెషన్స్ జడ్జి వారి కోర్టులో
Crl.M.P.No.64/2024 in C.R.P.No. /2025

బిట్వీన్:
అమ్మిరెడ్డి తిరుపతమ్మ వగైరాలు....పిటీషనర్లు
మరియు
అమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు వగైరా....రెస్పాండెంట్లు
టు,
1వ రెస్పాండెంటు : అమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు, తండ్రి.ముసలయ్య, ఆయుర్వేద వైద్యులు, చెరుకుంపాలెం గ్రామం, అచ్చంపేట మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా.

పై నెంబరు Crl.M.P. పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-07-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-07-2025

ఎస్.కోటయ్య,
షేక్ సనావుల్లా మొహమ్మద్,
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.
సెల్: 94936 42338.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.275/2022

బిట్వీన్:
కెనరా బ్యాంక్,మెయిన్ బ్రాంచ్ -2, గుంటూరు, రిప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మేనేజర్ .... వాది
మరియు
పాలకాయల నాగార్జున .... ప్రతివాది
టు,
పాలకాయల నాగార్జున, తండ్రి.శివ నాగేశ్వర రావు, నివాసం.డోర్ నెం.25-17-482, 2వలైను శ్రీనివాస రావు పేట, గుంటూరు సిటీ మరియు జిల్లా.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 04-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-07-2025

కొల్లా శరత్ బాబు,
వాది తరపు అడ్వకేట్,
యస్.వి.యన్.కాలనీ, గుంటూరు.
సెల్: 94410 77420

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No:1040/2022

Between:
State Bank Of India, SMEC Guntur, Rep.by it's Chief Manager. ...Plaintiff
And
Kanaparthi Bujji Babu ….. Defendant
To.
Kanaparthi Bujji Babu, S/o.Chintaiah, R/o.# 2-14-81/A, 2nd Line, Maha Lakshmi Colony, Opp. 8th Line, Syamala Nagar, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 29-07-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-07-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:118/2023

Between:
State Bank Of India, SMEC, Guntur, Rep. by it's Chief Manager ....Plaintiff
And
Bokka Gnanamma ….. Defendant
To.
Bokka Gnanamma, W/o. Danierl,R/o. # 7-6-848/352, 13th Line, Siva Nagaraju Colony, Guntur .

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:26-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:26-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

'తల్లికి వందనం' కోసం ధర్నా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ పిల్లలకూ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేసి కమిషనర్ ఐ.శ్రీనివాసులుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ రూ.25 వేల లోపు వేతనం పొందే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అమలు చేస్తామని హామీనిచ్చిన కూటమి నేడు పట్టణాల్లో రూ.12 వేలు, గ్రామాల్లో రూ.10 వేలలోపు ఆదాయం పొందుతున్న వారికే అమలు చేస్తామనే నిబంధన మోసపూరితమన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకూ తల్లికి వదనం నిధులు జమ చేయాలని, లేకుంటే ఆందోళను విస్తృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు బి.రామారావు, ఎ.ఆంజనేయులు, పరమేశ్వర, ఎం.ప్రతాప్, లక్ష్మి, బ్రహ్మయ్య, ఇంజినీరింగ్ కార్మికులు బి.శ్రీను, కె.విజయ్, రమేష్, జి.శ్రీను పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో 30 యూనిట్ల రక్తం సేకరణ

ప్రజాశక్తి - మాచర్ల : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచీ చీఫ్ మేనేజర్ ఎం.సతీష్‌కుమార్ అన్నారు. మెయిన్ బ్రాంచీ ఆవరణలో రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన సతీష్‌కుమార్ మాట్లాడుతూ 1806కు ముందర బ్యాంక్ ఆఫ్ కలకత్తా, బ్యాంక్ ఆఫ్ మద్రాస్, బ్యాంక్ ఆఫ్ బెంగాల్‌లు ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించగా 1806లో ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పిడిన బ్యాంక్‌లో పై 3 బ్యాంక్‌లను విలీనం చేసినట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం తరువాత 1955లో పార్లమెంట్ చట్టం ద్వారా ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చినట్లు వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌బిఐ బ్యాంక్ స్థాపించి జులై 1కి 70 ఏళ్లవుతున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో 70 వేల యూనిట్ల బ్లడ్ సేకరించి రక్తం అవసరమైన వారికి అందించలాని తమ బ్యాంక్ నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం మాచర్ల మెయిన్ బ్యాంక్ ఆవరణలో 30 మంది నుండి రక్తం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ మాచర్ల క్లస్టర్ పరిధిలోని అధికారులు ఆశోక్‌కుమార్, పున్నారావు, సంజీవ్‌కుమార్, రబ్బాని, యశ్వంత్, షరీఫ్, సునీల్‌కుమార్, సందీప్‌కుమార్, హరిమనోహరశ్రాస్తి, శిరిషా, రత్నశ్రీ, ఖాతాదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల సర్వేయర్‌గా సాల్మాన్ రాజు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచవరం మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.సాల్మాన్ రాజును మాచర్ల మండల సర్వేయర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం తహశీల్దార్ కిరణ్‌కుమార్‌ను కలసి బాధ్యతలు స్వీకరించారు. మాచర్ల మండల సర్వేయర్‌గా ఇప్పటి వరకు పనిచేసిన రఘుపతి మంగళగిరికి బదిలీ అయ్యారు.

పిచ్చికుక్క దాడి - 10 మందికి గాయాలు

ప్రజాశక్తి పెదకూరపాడు

మండలంలోని పాటిబండ్లలో పిచ్చికుక్క దాడికి ఆరుగురు చిన్నారులతోపాటు మరో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో 15 ఏళ్ల స్వాతి, మూడేళ్ల మహేష్, జాషువా రత్నకుమార్, జోసెఫ్, నాలుగేళ్ల బ్లెస్సి ప్రశస్త, 63 ఏళ్ల పాములు, 69 ఏళ్ల సామ్రాజ్యం, 12 ఏళ్ల నాగమణి, 26 ఏళ్ల నవీన్, 11 ఏళ్ల దివ్య, 51 ఏళ్ల మొయిజే తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు.

సాగుకు ఈ ఏడాదైనా అవకాశం ఇస్తారా?

- తహశీల్దార్‌కు చెరుకుంపాలెం డికె పట్టా రైతులు మళ్లీ విన్నపం
- 20 రోజుల్లో పరిష్కరించకుంటే ఆందోళన : రైతుసంఘం

ప్రజాశక్తి - అచ్చంపేట

ఈ ఏడాదైనా తమ పొలాల్లో సాగుకు అవకాశం కల్పించాలని మండలంలోని చెరుకుంపాలెం గ్రామానికి చెందిన పలువురు డికె పట్టా రైతులు తహశీల్దార్ ఎం.సరోజను వేడుకున్నారు. ఈ మేరకు రైతుసంఘం నాయకులతో కలిసి బుధవారం వినతిపత్రం ఇచ్చారు. రైతుసంఘం నాయకులు రావెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అచ్చంపేట మండలం తాళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 321-7లో 1993వ సంవత్సరంలో వంద ఎకరాలకు పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన పేద రైతులకు పట్టాలిచ్చారని, వర్షాధారిత భూములు కావడంతో డికె పట్టాలు పొందినవారు కంది సాగుచేస్తూ వచ్చారని చెప్పారు. అయితే అడవి పందుల బెడద కారణంగా నష్టాలపాలైన 16 మంది రైతులు 19 ఎకరాల్లో సాగుకు విరామిచ్చారని, ఇటీవల ఎత్తిపోతల పథకం నీరు రావడంతో వ్యవసాయానికి మళ్లీ సిద్ధమయ్యారని చెప్పారు. అయితే అటవీ అధికారులు వాటిని తమ భూములంటూ కొందరి రైతులపై కేసులు నమోదు చేశారని, వ్యవసాయ ట్రాక్టర్లు కూడా పొలంలోకి వెళ్లనివ్వడం లేదని అన్నారు. దీనిపై గతేడాది తహశీల్దార్‌కు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో గుంటూరు కలెక్టర్‌ను కలిశామని, అటవీ, రెవెన్యూ అధికారులు ఇద్దరు జాయింట్ యాక్షన్ కమిటీతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారని వివరించారు. గతేడాది డిసెంబర్‌లో సర్వేయర్, అటవీశాఖ అధికారులు హద్దులు నిర్ణయించారపి. ఆ తర్వాత రైతులకు వారి భూముల మధ్య హద్దులు నిర్ణయించడం, సర్వే అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయటం వంటి ప్రక్రియ కొనసాగలేదని, ప్రస్తుతం వ్యవసాయ సీజన్ వచ్చినా సమస్య అంతే ఉందని తెలిపారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ తాను కొత్తగా వచ్చానని, రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కాలయాపన చేయకుండా భూములకు హద్దులు నిర్ణయించి పాస్ పుస్తకాలు మంజూరు చేస్తే బ్యాంకుల ద్వారా రుణాలు పొంది వ్యవసాయం చేసుకుంటారని, 20 రోజుల్లోగా సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని రైతు సంఘం నాయకులు చెబుతున్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో డికె పట్టా రైతులు సుంకర భానురావు, సుంకర వెంకటేశ్వర్లు, డి.మేరీ, కె.నాగసంధ్య, వల్లప్ప గోపి, కెకె రెడ్డి ఉన్నారు.

తహశీల్దార్‌కు విన్నవించేందుకు వచ్చిన డికె పట్టాదార్లు

రంగు మారిన నీరు.. సరఫరాలో మారని తీరు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తుతున్నాయి. మురుగునీరు రావడం, వాసన వస్తుండడంతో స్థానికులు రోగాలొస్తాయేమోనని ఆందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యలపై అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన కరువైందని విమర్శిస్తున్నారు. పట్టణంలో రోజుకు కోటీ 20 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తుండగా 45 వేల ట్యాపు కనెక్షన్లు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు లెక్కలు చెబుతున్నాయి. తమకు ట్యాప్ కనెక్షన్ ఉన్నా ప్రైవేటు వాటర్ ప్లాంట్ల నుండి తాగునీటిని కొనాల్సిన దుస్థితి నెలకొందని పట్టణ వాసులు వాపోతున్నారు. కొద్దిరోజులుగా కొమరవెల్లిపాడు సమీప ప్రాంతాల్లో రంగు మారనీరు వస్తున్నాయని అక్కడివారు చెబుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సైతం అధికారులకు పలుమార్లు ఆదేశాలిచ్చినా పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండడం లేదు. మున్సిపాల్టీ సరఫరా చేసే

నీటిని అధికారులైనా పరిశీలిస్తున్నారా? లేదా? అని సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. తాగునీటి సరఫరాలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

5న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో వచ్చేనెల 5న జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై అధికారులతో మండల న్యాయసేవా సమితి కమిటి అధ్యక్షులు, ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస్ కళ్యాణ్ బుధవారం సమీక్షించారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి పోలీస్, న్యాయవాదులు కృషి చేయాల న్నారు. కోర్టులు చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని, ఇరుపక్షాలు రాజీ చేసుకో సుకొని కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.

వాహన తనిఖీలు - రూ.90 వేల అపరాధ రుసుం వసూలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోడ్డు ప్రమాదాలు గతంలో కంటే అధికమైన నేపథ్యంలో వాటిని నివారించడానికి రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మండల సహాయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.ఎల్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం చిలకలూరిపేట - నరసరావుపేట మార్గంలో ఆర్టీసీ అధికారులతో కలిసి పోలీస్, రవాణా శాఖలు వాహన తనిఖీలు చేపట్టాయి. 45 వాహనాలను తనిఖీ చేయగా ఇన్సూరెన్స్, పొల్యూషన్ ధ్రువపత్రాలు లేని, హెల్మెట్ ధరించని 13 వాహనదార్లపై కేసులు నమోదు చేశారు. వీటిల్లో ఇన్సూరెన్సు సర్టిఫికెట్ లేనివి 3, పొల్యూషన్ సర్టిఫికెట్ లేనివి 3, హెల్మెట్ ధరించకుండా వాహనము నడుపుతున్న కేసులు 7, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేనివి 6, పన్ను చెల్లించని వాహనాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. 3 వాహనాలను స్వాధీనం చేసుకుని భద్రత నిమిత్తం ఆర్టీసీ డిపోలో ఉంచామన్నారు. అపరాధ రుసుంగా రూ.90,820 వసూలు చేశారు. తనిఖీలు నిత్యం జరుగుతాయని, వాహనదార్లు తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాల నివారణలో సహకరించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి యోగాంధ్ర డ్రాయింగ్ పోటీల్లో పల్నాడుకు బహుమతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో పల్నాడు జిల్లా ప్రతిభను చూపింది. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతిని, వ్యాస రచన పోటీలో 2వ బహుమతిని, సింక్రొనైజ్డ్ గ్రూప్ పోటీలో 3వ బహుమతిని పల్నాడు వాసులు గెలుసుకున్నారు. వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

బహుమతి పొందిన పల్నాడు జిల్లా వాసులు

దుగ్గిరాలలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, నిడమర్రులో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు

యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ ప్రదర్శనలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

అమెరిక యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో మండల కేంద్రం దుగ్గిరాలలోని ముర్తజా నగర్ జెండా చెట్టు వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. రెండేళ్ల నుండి పాలస్తీనా ప్రజలపై మారణ హోమం సృష్టిస్తూ ఆహారం మందుల వంటి నిత్యవసర వస్తువులు అందకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఇజ్రాయిల్ ఆహంకారాన్ని ఖండించారు. అమెరికా అండ దండలతో ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందని అన్నారు. అమెరికా ఆయుధాలు అమ్ముకునేందుకు ప్రపంచంలో యుద్ధాన్ని ప్రోత్సహిస్తుందని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి వర్ధిల్లాలని అమెరికా నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెట్టి బాలరాజు ఎం.నాగమల్లేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, ఎం.నరసింహారావు, జి.శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాసరావు, వై.బ్రహ్మేశ్వర రావు, శివయ్య కరీముల్లా షేక్ సుభాని, ఎస్.ఎ.బాషా, ఎస్.కె. మునీర్, జానీ హనీఫ్, శివ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిడమర్రు రావి చెట్టు సెంటర్ వద్ద గల ఆఫీస్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా అండతో పాలస్తీనా, ఇరాన్‌లపై చేస్తున్న దాడులను ఖండించాలన్నారు. హాస్పిటల్స్, స్కూల్స్ జనావాసాలపై దాడులు జరపటం హేయమైన చర్యని యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారం కావని మానవ వినాశనం జరుగుతుందని ఇప్పటికైనా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. సిపిఎం నాయకులు కట్టెపోగు ప్రకాశరావు మాట్లాడుతూ యుద్ధకాంక్షలతో అమెరికా అండ చూసుకొని ఇజ్రాయిల్ దేశం మారనకాండ సాగిస్తున్నదని ఇప్పటికే 50 వేల మంది చనిపోయి ఉన్నారని అయినా కానీ యుద్ధ దాహం తీరటం లేదన్నారు. అమెరికా తమ ఆయుధ వ్యాపారాన్ని విస్తరించుకోవడం కోసం ప్రపంచాన్ని యుద్ధబాట పట్టిస్తోందని, అమెరికా తన ఆలోచన మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నిడమర్రు రెండో శాఖ కార్యదర్శి గైరుబోయిన నాగేశ్వరరావు, ఎం.అంకమ్మరావు కె.బ్రహ్మం, కె.మరియదాసు, కె.దేవదానం పాల్గొన్నారు.

మోటూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మహోన్నత వ్యక్తి మోటూరు హనుమంతరావు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

చిన్నతనంలోనే విద్యార్థి ఉద్యమంతో జీవితం ప్రారంభించి, చివరి శ్వాస వరకు పేద ప్రజలకు సేవలు అందించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ మోటూర్ హనుమంతరావు కామ్రేడ్ మోటూరి హనుమంతరావు అని పలువురు నాయకులు కొనియాడారు. మండలంలలోని పొనుగుపాడు గ్రామంలో కామ్రేడ్ మోటూరి హనుమంతరావు 24వ వర్ధంతి ఘనంగా జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కొంగర రాఘవయ్య మోటూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ కామ్రేడ్ మోటూరి హనుమంత రావు జీవితాన్ని ఆశయంగా తీసుకొని మనం ముందుకు పోవాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, గ్రామ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, కె.వెంకటరావు, క్రోసూరు కోటేశ్వరరావు, జి.నతానియేలు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

సమ్మె నోటీసు అందిస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి శివాజీ

ప్రజాశక్తి - పెదకాకాని

జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పెదకాకాని పంచాయతీ అధికారి రాజారామ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21000 ఇవ్వాలని జీవో నెంబర్ 132. 142. 680 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగే సమ్మెలో పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని,, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికుల తొలగింపును ఆపాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు అంగన్, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులకు తల్లికి వందనం వర్తింపజేయాలని శివాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సంకూరి నిలాంబరం ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.ఆదిలక్ష్మి, రాజకుమారి, వి.ఆవాజ్, ఎస్.జైపాల్, పి.సుజాత, రాహేహిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి

ప్రాతూరు రోడ్డులో నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు పారిశుద్ధ్య కార్మికులకు వర్తింపచేయాలని సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద పారిశుద్ధ్య కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కృష్ణ మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మురుగు నీరు నిల్వ ఉండకుండా, వీధులను శుభ్రం చేస్తూ సేవ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు పేదవారేనని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులనే సాకుతో, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం పథకం పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు వర్తింప చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని పారిశుద్ధ్య కార్మిక కుటుంబాలకు వర్తింపచేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు కరోనా వంటి భయంకరమైన వైరస్లు వ్యాప్తి చెందినప్పుడు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేశారని ఆయన గుర్తు చేశారు. ఒకవైపున రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదలందరికీ సంక్షేమ పథకాలు ఇస్తూ, అభివఅద్ధి చేస్తున్నామని కూటమి ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులు పేదవారు కారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

స్మార్ట్ మీటర్లతో కార్మికుల జీవితాలు దుర్భరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అదాని స్మార్ట్ మీటర్ల వల్ల రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ స్కీం కార్మికుల జీవితాలు దుర్భరంగా మారనున్నాయని సిఐటియు చెప్పారు. బుధవారం చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ అదాని స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ రంగంలో అప్రకటిత సంస్కరణలు అమలు చేయాలని చూస్తున్న పాలకులపై మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీల పెంపు కారణంగా అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో పాటు ఇంటి అద్దెలు కూడా పెరిగి అప్పుల ఊబిలో కార్మికులు కూరుకుపోయే పరిస్థితులు దాపురించనున్నాయని చెప్పారు. స్మార్ట్ మీటర్లు కాస్త షాక్ మీటర్లుగా అవతరించనున్నాయని తెలిపారు. ఇంటి పన్ను కాస్త పంటి పన్నుగా మారి అవస్థలకు గురిచేస్తుందన్నారు. తొలుత సిఐటియు యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ వల్లి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎం దుర్గాప్రసాద్, వి.లక్ష్మీనారాయణ, ఎం.నాగేశ్వరరావు, గోపి శ్రీనివాసరావు, భాస్కర్, సుధాకర్, మరియమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ పొందిన ఆదర్శ నాయకులు నెలకుదిటి

సంస్మరణ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రవి

ప్రజాశక్తి - తుళ్లూరు

తొలితరం కమ్యూనిస్టు నేత, ప్రజలలో ఎనలేని గౌరవం, గుర్తింపు, విస్తృత ప్రజాదరణ పొందిన ఆదర్శ నాయకులు నెలకుదిటి నాగేశ్వరరావు జీవితం నేటి తరానికి మార్గదర్శకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రవి అన్నారు. నాగేశ్వరరావు 80 వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన దొండపాడులో మంగళవారం రాత్రి సంస్మరణ సభ జరిపారు. నాగేశ్వరరావు, ఆయన సహచరులు తల్లం శివన్నారాయణ, నెలకుదుటి హనుమంతరావు, నెలకుదిటి సత్యం చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొండపాడు సెంటర్లో, నాగేశ్వరరావు సమాధి వద్ద అరుణ పతాకాల ఆవిష్కరణ జరిగింది. అనంతరం ప్రదర్శన జరిపారు. సభలో ఎం.రవి మాట్లాడుతూ గుంటూరు తాలూకాలో రైతు సంఘం ఏర్పాటుకు ఎనలేని కృషిచేసిన నెలకుదిటి నాగేశ్వరరావు టుబాకో మార్కెటింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారని అన్నారు. బియ్యం దొరక్క పేదలు ఇబ్బందులు పడుతున్న రోజుల్లో తాలూకా ప్రజా ఆహార కమిటీకి కార్యదర్శిగా ఉండి అహెూ రాత్రులు కృషి చేసి దొంగ మార్కెట్ నరికట్టి బియ్యం పేదలకు అందే విధంగా నాగేశ్వరరావు కృషి చేశారని అన్నారు. ఎన్ని ఆటంకాలు, ఇబ్బందులు ఎదురైన నాగేశ్వరరావు ఆశయ స్ఫూర్తితో ఆయన ఎత్తిన ఎర్రజెండా అండతో ప్రజా సమస్యల పరిష్కారానికి మున్ముందుకే సాగుతామని అన్నారు. రాజధానిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలని, నిలిపివేసిన సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని అన్నారు. రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మైనేని గిరిజ మాట్లాడుతూ తుళ్లూరు తాలూకాలో రైతులు, కూలీల సమస్యల పరిష్కారానికి నాగేశ్వరరావు ప్రణాళిక బద్ధంగా కృషి చేశారని అన్నారు. విశ్రాంత లెక్చరర్ నెలకుదిటి పెద వెంకటయ్య మాట్లాడుతూ నాగేశ్వరరావు ప్రజల మన్ననలు పొందిన ఆదర్శ నాయకుడని, ఆయన్ని రోల్ మోడల్‌గా తీసుకొని పనిచేశానని చెప్పారు. అమరావతి ఉద్యమానికి నాగేశ్వరరావు స్ఫూర్తి తోడ్పడిందని అన్నారు. సభలో నెలకుదుటి వెంకటేశ్వరరావు, జమ్ముల శ్రీనివాసరావు, గూడూరి బుల్లిబాబు, నెలకుదిటి శ్రీనివాసరావు, సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్, పేరం బాబురావు, కుంభా ఆంజనేయులు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

197వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 197వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను షేక్ సుభాని, ఎం. గురవయ్యలు ప్రారంభించారు. దీక్షలలో ఎన్.సుబ్బారావు, యహెూషువ, సి.హెచ్.పిచ్చయ్య, షేక్ ఇస్మాయిల్, ఎం.గురవయ్య కూర్చున్నారు. కార్యక్రమంలో కె.స్టీవెన్, బి.సూర్యప్రకాశరావు, షేక్ బాషా, ఆరిఫ్, నాగేశ్వరరావు, ఇమాంబీ, శారద, రమణ, సారమ్మ, దుర్గాభవాని, నీరుడు దుర్గారావు మహిళలు పాల్గొన్నారు.

చేపల మార్కెట్ వద్ద మురుగు కాల్వలో వ్యర్థాలు

ముక్కు మూసుకున్నా వదలని కంపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ ప్రాంతం చేపల మార్కెట్, ఇతర మాంసాహార దుకాణాలు పలువురు చిరు వ్యాపారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో మురుగు కాల్వలలో చెత్త పేరుకుపోయి దుర్వాసన రావడంతో ప్రజలు అటువైపు వెళ్లాలంటేనే ముక్కు మూసుకొని వెళుతున్నా కంపు ఆగడం లేదని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు ఎల్.బి మార్కెట్ పరిసర ప్రాంతంలో చెత్తను రోజు శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు చూసీచూడ నట్లు వ్యవహరించడం సరికాదని రద్దీగా ఉండే ప్రదేశంలో చెత్త ఉండటం వలన అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రాంత వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఎల్.బిమార్కెట్ ప్రాంతంలో ఉన్న చెత్తను శుభ్రం చేయడంతో పాటు మురుగు కాల్వలు బాగు చేయాలని కోరుతున్నారు.

శవాలతో రాజకీయ పునాది రాళ్లు

జగన్‌పై మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి విమర్శ

ప్రజాశక్తి - మాచర్ల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శవాలతో రాజకీయ పునాది రాళ్ళు వేసుకున్న సైకో జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం, రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటనపై బుధవారం జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో జగన్ రెడ్డిలాంటి సైకో రాజకీయవేత్త మరొకరుండరని మండిపడ్డారు. గత ఏడాది జగన్ మోసపూరిత మాటలు నమ్మి, ఎన్నికల్లో వైసీపీ గెలుస్తోందని కోట్లలో బెట్టింగ్ కాసి, అప్పులై, ఆత్మహత్య చేసుకున్న నాయకుడు నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఇప్పుడు పరామర్శించడమేమిటని ప్రశ్నించారు. జగన్‌కు శవ రాజకీయం సాధారణ ఎజెండా అని ఎద్దేవా చేశాడు. పల్నాడు ప్రజలకు ఏం చేశావని నీ మొహం చూపించాడానికి వచ్చావని విమర్శించారు. ప్యాలెస్ నుంచి జగన్ కాలుబయటపెడితే చాలు పచ్చని చెట్లతో పాటు ప్రజలకు సైతం ప్రమాదమేనని ఆరోపించారు. ఇప్పటికైనా మీ కారు టైర్ కింద నలిగిపోయిన దళిత వృద్ధుడు సింగయ్య కుటుంబానికి క్షమాపణ చెప్పి, శవ రాజకీయాలు మాను కోవాలని జూలకంటి హితవు పలికారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న పీడీ సిద్ధరామలింగమూర్తి

ఉపాధి హామీ పనులపై సమీక్ష

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఉపాధి పనులు వేగవంతం చేయాలని పల్నాడు జిల్లా డ్వామా పీడీ సిద్ద రామలింగమూర్తి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పండ్ల తోటలు విస్తీర్ణం పెంచాలని సూచించారు. ఫామ్ పాండ్ లక్ష్యం చేరుకోవాలన్నారు. లేబర్ రిపోర్టు ను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో కోటమ్మ, క్షేత్ర సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ముఖ్యమంత్రి పెద్దపీట

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖలో భాగమైన ప్రకృతి వ్యవ సాయానికి పెద్దపీట వేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని కలెక్టరేట్‌లో రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించడం వల్ల పెట్టుబడులు తగ్గుతాయనీ, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు సాధించడంతో పాటు నేల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, వ్యవ సాయం, గ్రామీణ ప్రాంతాలు అభి వృద్ధి చెందితే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందినట్లన్నారు. రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం సాగులో మితిమీరిన పురుగు మందులు, ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి కె.అమలకుమారి మాట్లా డుతూ భూమిని 365 రోజులు పచ్చని పంటలతో కప్పి ఉంచడం వలన భూమికి నిరంతరం కర్బనం చేకూరు తుందని సూక్ష్మజీవులు శిలీంద్రాల ఉద్భృతి పెరిగి భూమి సారవంతమవుతుందన్నారు. జీవ వైవిధ్య పంటలు వేయ డం ద్వారా ప్రధాన పంటకు చీడపీడల ఉధృతి తగ్గు తుందన్నారు. చీడపీడల నివారణకు సహజసిద్ధ కషాయాలు వినియోగిస్తే పర్యావరణానికి, భూమికి, నీటికి ఎటువంటి హాని జరగదన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ శాఖ

‘దృష్టి మళ్లించేందుకు జగన్ నాటకాలు’

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

జనం దృష్టి మళ్లించేందుకే జగన్ పరామర్శల నాటకాలు ఆడుతున్నారని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. జగన్ అయిదేళ్ల దోపిడీ, దురాగతాలపై రోజుకో కుంభకోణం వెలుగు చూస్తోందని మద్యం కుంభకోణంలో ఇప్పటికే వైకాపా నేతలతో జైళ్లు నిండే పరిస్థితి నెలకొందని అన్నారు. జగన్ సొంత చెల్లి ఫోన్ ట్యాప్ చేయించాడని షర్మిలానే కన్నీరు పెట్టుకుంటున్నారు. చేసిన దారుణాలకు కులం, మతం రంగు పులిమి తప్పించుకోవాలని జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మనుషుల ప్రాణాలు తీసి, ఆ శవాలను దాటుకుని ఊరేగింపులా? ఇదేమి ఉన్మాదం? అని ప్రశ్నించారు. చేసింది చాలక బెట్టింగ్ వేసి నష్టపోయి ఆత్మ హత్య చేసుకున్న వాళ్ళకి పరామర్శల ద్వారా జగన్ ఏం సందేశం ఇస్తున్నాడని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా చూసినా హత్యలు, అరాచకాలే అని ఇప్పుడు మళ్లీ పరామర్శలో చంపుతాం, నరుకుతామంటూ ప్లకార్డులు, ఫ్లెక్సీలతో రాష్ట్ర ప్రజలకు చెప్పడంలో ఆయన నైజం ఏమిటో తెలుస్తోందన్నారు. ఉన్మాదంలో విచక్షణ మరిచి ఇద్దరి ప్రాణాలు బలిగొన్నందుకు జగన్‌పై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించండి

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి

వినుకొండలో అవగాహన కల్పిస్తున్న అధికారి వరలక్ష్మి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేయాలని పల్నాడు జిల్లా రైతు శిక్షణా కేంద్రం డిడిఎ ఎం.శివకుమారి రైతులకు వివరించారు. బుధవారం సత్తెనపల్లి మండలం గుడిపూడి, లక్ష్మీపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మండల వ్యవసాయాధికారి బి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి, మిరప వరి పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్టె పైరులైన జనుము, జీలుగ, పిల్లిపేసర పంటలు సాగు చేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నుకోవాలని సూచించారు. డిడిఎ మాఊకౌలు రైతులు అందరూ మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంల ద్వారా భూ యజమానులు అంగీకారంతో పంట సాగు హక్కు పత్రాలు పొందాలని సూచించారు.అధీకత డీలర్ల వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. మిరప సాగు చేసే రైతులు షేడ్ నెట్‌లలో నారు పెంచుకోవాలని సూచించారు. పల్నాడు జిల్లా రైతు శిక్షణా కేంద్రం నుంచి విచ్చే సిన వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ తొలకరి వర్షాలకు నవధాన్యాలను సాగు చేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నుకోవటం వలన సూక్ష్మ జీవులు అభివృద్ధి చెంది భూమి సారవంత అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో, వ్యవసాయ అధికారిణి ఎం,అరుణ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని పిట్టంబండ, ఉమ్మడివరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించుట జరిగినది. దీనిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి జి .వరలక్ష్మి మాట్లాడుతూ కౌలు రైతులు సిసిఆర్‌సి.కార్డులులకు అప్లికేషన్లు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి ఇవ్వాలని తద్వారా కౌలు రైతు కార్డులు పొంది ఈ పంట నమోదు,క్రాప్ ఇన్సూరెన్స్, విత్తన రాయితీ, పంట రుణాలు పొందవచ్చు అన్నారు. పిఎండిఎస్. కిట్లు రైతుల భూమిలో సాగు చేయడం ద్వారా భూమి సారవంతం అవుతుందని వివిధ రకాల బ్యాక్టీరియా అభివృద్ధి చెందితద్వారా భూమిలో ఉన్న అనేక రకాల పోషకాలు, విటమిన్లు, ఎంజైములు మొక్కకు లభించునని తెలియజేశారు.కార్యక్రమంలో వీఏఏ డి.చాందిని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎడ్లపాడు మండలంలోని లింగరావుపాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం, పల్నాడు జిల్లా నుండి వ్యవసాయ అధికారి ఎస్ కోటయ్య మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా పొందాలో, వ్యవసాయం లాభసాటిగా చేసుకునేందుకు రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఖరీఫ్‌లో విత్తన శుద్ధి పొలంలో పాటించవలసిన మెలకువలు తెలిపారు. కార్యక్రమంలో జీవన్ నాయక్, గ్రామ పెద్దలైన సాధినేని సుధీర్, తోకలా రాజేశ్, గ్రామ వ్యవసాయ సహకులైన హజరాబీ గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న పుల్లా పద్మజ

ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పుల్లా పద్మజ

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రం ఈపూరు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా పుల్లా పద్మజ బుధ వారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా హంసవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ బదిలీపై ఆమె ఈపూరుకు వచ్చారు. గత మూడేళ్లుగా ఈపూరు మోడల్ స్కూల్‌కు ప్రిన్సిపాల్ లేకపోవడంతో ఉపాధ్యాయులే ఇన్‌చార్జిలుగా అదనపు బాధ్యతలు నిర్వహించారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

500 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో మండలంలోని బలుసుపాడు గ్రామంలో మెగా మెడికల్ మెడికల్ క్యాంప్‌ను బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోదరులు కొండవీటి పాపారావు చొరవతో కాటూరి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిష్ణాతులైన వైద్యులు, మెడికల్ క్యాంపులో పాల్గొన్న 500 మంది గ్రామస్తులకు ఉచితంగా పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తా మన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గంటా పాపయ్య, పాల్గొన్నారు.

శాఖాపరమైన సేవలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

“రెవెన్యూ డే” కార్యక్రమాన్ని రేపు ఘనంగా నిర్వహించనున్నామని తహశీల్దార్ కె శ్రీనివాస్ శర్మ తెలిపారు. దీనికి సంబంధించి మండల రెవిన్యూ కార్యాలయం వద్ద మండల రైతులు, ప్రజలకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలు, కార్యాలయ రికార్డులు రైతుల కొరకు ప్రదర్శించేందుకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ డిపార్టుమెంట్ చేసే సేవలకు సంబంధించి అవగాహన కల్పిస్తామన్నారు. అదేరోజు ప్రజలు ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్ పెట్టుకొంటే వారికి సదరు సభలో పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యాలయ ఉద్యో గులకు వారి ప్రతిభను బట్టి అవార్డు, ధ్రువీకరణ పత్రం జారీ చేస్తామని అన్నారు.

పర్యటన పేరుతో జగన్ అలజడి

ప్రజాశక్తి - మాచర్ల

పర్యటనల పేరుతో జగన్ రెడ్డి అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు ఆరోపించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జగన్ గెలుస్తాడని పందేలు కాసి డబ్బులు పోగొట్టుకుని నాగమల్లేశ్వరరావు గడ్డి మందుతాగి ఆత్మహత్య చేసుకున్నపుడు జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేయటంలో జగన్ ముందుంటాడని, తన ఉనికి కోసం ప్రశాంతతమైన వాతావరణాన్ని చెడగొడుతున్నాడన్నారు. జగన్‌మోహన్ రెడ్డి వల్ల చనిపోయిన నాగమల్లేశ్వరరావు కుటుంబ అప్పులు మొత్తం తీర్చాలని కోరారు. ప్రస్తుత జగన్ రెడ్డి పర్యటన వలన ఇద్దరు ప్రాణాలు పోయాయని, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.కోటి నష్టపరిహారం అందించాలని యాగంటి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. సమావేశంలో తిక్క కొండలు, కోటేశ్వరరావు, గాజుల ఆంజనేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భీమవరపు పద్మావతి

ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కొల్లిపర

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని కొల్లిపర మండల పరిషత్ అధ్యక్షురాలు భీమవరపు పద్మావతి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ 6 కోట్ల రూపాయల నిధులతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రాజకీయాలకతీతంగా గ్రామాలలో అభివృద్ధికి కఅషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ సిద్ధార్థ, సర్పంచ్ పిల్లి రాధిక, ఎస్ఐ కోటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు..

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో టి.చందన తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు తప్పక పాల్గొనాలని తెలిపారు. గత సమావేశంలో అధికారులు తీసుకున్నటువంటి అభివృద్ధి పనులు టార్గెట్ల పూర్తిస్థాయి వివరాలతో అధికారులందరూ పాల్గొనాలని తెలిపారు.

నిత్య అన్నదాన పథకానికి సహకరించండి

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక మల్లేశ్వర స్వామి నిత్య అన్నదాన కార్యక్రమానికి బుధవారం గుంటూరు జిల్లా, దుగ్గిరాల గ్రామానికి చెందిన బల్లు శివ సాంబ్రాజ్యం గారి జ్ఞాపకార్థం బొల్లు వెంకటేశ్వర ప్రసాద్, బొల్లు నాగ వెంకట్ లక్ష రూపాయలు విరాళం అందింశారని ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. అలాగే పాత గుంటూరుకు చెందిన ఆవుల గాలిరెడ్డి జ్ఞాపకార్థం ఆవుల శివ కుమార్ కూడా అన్నదాన పథకానికి రూ. 51,500లు విరాళం అందించారని వివరించారు. నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళాలు సమర్పించి ఆలయ అబివృఅద్ధికి సహకరించలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

డప్పు వాయిస్తున్న నాయకులు

మందకృష్ణ సన్మానాకి చేబ్రోలు నాయకులు

ప్రజాశక్తి - చేబ్రోలు

పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి వికలాంగుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న సన్మాన కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు మండలం నుంచి వికలాంగుల సంఘం నాయకులు వెళ్లినట్లు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వై.కె.విశ్వనాథ్ మాదిగా తెలిపారు. తొలుత నారాకోడూరు గ్రామంలో డబ్బులతో దండోరా నిర్వహించి, ఎమ్మార్పీఎస్ జండా ఏర్పాటు నిర్మాణము కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎ, అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మురికిపూడి హృదయ రాజు మాదిగ, జిల్లా కార్యదర్శి కేకల బాబు, కూచిపూడి సుంద్రబాబు మాదిగ, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలు రాజు, మండల అధ్యక్షురాలు కొండేపాటి నవమణి, కార్యదర్శి దేగల బాబు మాదిగ, మండల అధ్యక్షుడు చిలక నాగేశ్వరరావు మాదిగ, నంబూరు తబితా మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీసీలకు పెద్ద పీట వేస్తున్న టీడీపీ

మండల అధ్యక్షుడిగా పల్లబోతుల నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పల్లబోతుల శ్రీనివాసరావును అభినందిస్తున్న టిడిపి నాయకులు

బీసీలకు తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేస్తోందని బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. టిడిపి మంగళగిరి రూరల్ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన పల్లబోతుల శ్రీనివాసరావును బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు పల్లబోతులను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు. సుందరరావు యాదవ్ మాట్లాడుతూ పల్లబోతుల, గ్రామ టీడీపీ అధ్యక్షునిగా 8 సార్లు పనిచేయడంతో పాటు జిల్లా పార్టీ బీసీ సెల్, తెలుగు యువత కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేశారన్నారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా పల్లబోతుల శ్రీనివాసరావు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, శ్రీనివాసరావును రూరల్ అధ్యక్షునిగా నియమించడం అభినందనీయమన్నారు. పల్లబోతుల నాయకత్వంలో రూరల్‌లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కరరావు, గుంటూరు ఛానల్ నీటి సంఘాల చైర్మన్ మాణిక్యాల రవి, టీడీపీ సీనియర్ నాయకులు దానబోయిన రామరాజు, న్యాయవాదులు దొడ్డక బ్రహ్మయ్య, ఎం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు ఎండి ఇబ్రహీం, కొరిమి రంగబాబు, చింకా కోటేశ్వరరావు, ఆర్ల నాగేశ్వరరావు, బీవీఎల్ నారాయణ, ఆర్దల బాజీ, కుక్కల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓబిసి మహిళల సబ్‌కోటా ముందే తేల్చాలి

ప్రజాశక్తి - గుంటూరు

మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటు చేసిన చట్టాన్ని వెంటనే సవరించి, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళకు ఎంత సబ్- కోటా ఇస్తారో కేంద్ర ప్రభుత్వం ముందే తేల్చాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023లో 128వ రాజ్యాంగ సవరణ చేసి, 33 శాతం చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చేలా కేంద్రం చట్టం చేయడం సంతోమని, అయితే భారతీయ కుల సమాజంలో ఎస్సీ, ఎస్టీ మహిళల వలే ఓబీసీ మహిళలు ఆదిపత్య కుల పెత్తందారీ వర్గాల మహిళలతో ఏమాత్రం చట్టసభల ఎన్నికల్లో పోటీ పడలేకపోతున్నారన్నారు. ఇప్పుడున్న మహిళా రిజర్వేషన్ చట్టాన్ని యధాతథంగా అమలు జరిపితే, ఆధిపత్య వర్గాల మహిళలతోనే పార్లమెంటు నూరు శాతం నిండిపోతుందన్నారు. అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకబడి ఉన్న అణగారిన వర్గాలకు చెందిన ఓబీసీ మహిళలకు, మహిళా రిజర్వేషన్లలో సబ్‌కోటాను దేశవ్యాప్తంగా ఓబీసీ సంఘాలు అందుకే కోరుతున్నాయన్నారు. 2027 డిసెంబర్ చివరికల్లా జనగణనతో పాటు సమగ్ర కుల గణన పూర్తవుతున్నందున, ఆపై దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల శాసనసభల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కాగానే, 2029 ఎన్నికలలో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే లోపే, చట్టసభలలో మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని సవరించి, ఓబీసీ మహిళకు సబ్-కోటా ఏర్పాటు చేయాలని శంకరరావు కోరారు.

గోల్డ్ మెడల్స్ సాధించిన ఎస్ఆర్ఎంయు విద్యార్థినులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థినులు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగిన సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మహిళా రన్నర్లు గోల్డ్ మెడల్స్‌ను కైవసం చేసుకున్నారని ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. 400, 200 మీటర్ల పరుగు పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి నాలుగు పతకాలను దక్కించుకున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వరుసగా నాలుగు మెడల్స్‌ను సాధించడం విశేషమన్నారు. ఈ సందర్భంగా రన్నర్లు రజిత, స్వాతి శిరీషలను డాక్టర్ పి.సత్యనారాయణ అభినందించారు.



కృష్ణను అభినందిస్తున్న దావులూరు శ్రీనివాసరావు

దాసరి కృష్ణకు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

టిడిపి తాడేపల్లి మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన దాసరి కృష్ణకు బుధవారం పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామానికి చెందిన ఏపీ అభ్యుదయ రజక సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు దావులూరు శ్రీనివాసరావు దాసిర కృష్ణను ఆయన నివాసంలో కలిస శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై స్థాపించిన టిడిపిని, తాడేపల్లి మండలంలో తన శక్తి వంచన లేకుండా దాసరి కృష్ణ నడిపించాలని, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలతో కలిసి, కృషి చేయాలని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ నాయకులు జంగాల వెంకటేష్, టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి కమిషన్ చైర్మన్‌కు అభినందనలు

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి బుధవారం అభినందనలు తెలిపారు. ఆమెరకు తాడేపల్లిలోని ఎస్ సి చైర్మన్ కార్యాలయంలో ఆయనకు చాలువా కప్పి సన్మానించారు. అనంతరం మొక్కను బహుకరించారు.

జవహర్‌ను అభినందిస్తున్న ఉండవల్లి శ్రీదేవి

యార్డు సెక్రటరీకి అర్జీ అందజేస్తున్న వ్యాపారస్తులు

వ్యాపారులకూ పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతులతో పాటు వ్యాపారస్తులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని స్థానిక శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారస్తులు సోమవారం గుంటూరు జాయింట్ కలెక్టర్కు ఇచ్చిన అర్జీని ధ్రువీకరిస్తూ బుధవారం స్థానిక మార్కెటింగ్ యాడ్ సెక్రటరీ జెవి సుబ్బారావుకు అర్జీని ఇచ్చారు. జాయింట్ కలెక్టర్‌కు ఇచ్చిన అర్జీ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకుల ద్వారా విచారణ చేయాలని యాడ్ సెక్రెటరీ ఆదేశించారు. దీనితో వ్యాపారస్తులు తాము గుంటూరులో ఇచ్చిన అర్జీ సక్రమమైనదేనని అందులో ఎటువంటి అవకతవకలు లేవని రాతపూర్వకంగా యార్డ్ సెక్రటరీకి అర్జీ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘాల అధ్యక్షులు పడుచూరి శ్రీనివాసరావు, వ్యాపారస్తులు పాశం దేవేంద్రనాథ్, పి.సత్య రంగయ్య, తన్నీరు పుల్లయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కటింగ్ చేస్తున్న టిడిపి శ్రేణులు

టిడిపి అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

టిడిపి అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు కోరారు. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో, టిడిపి తాడేపల్లి మండల నూతన అధ్యక్షుడిగా నియమించిన దాసరి కృష్ణను ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. టిడిపి వడ్డేశ్వరం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో, టిడిపి నాయకులు కేక్ కటింగ్ చేసి, మండల అధ్యక్షుడు కృష్ణకి అభినందనలు తెలిపారు. అనంతరం అంజుమాన్ పెద్దలతోనూ, చర్చి పాస్టర్లతోనూ ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, నాయకులు చావలి సురేష్, వడ్డేశ్వరం అబ్రహం, ఎస్.కె.నాగూర్‌వలి, షేక్ ఇమాంస, కామినేని సాంబశివరావు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎంటఎంసి కమిషనర్ ఎస్.కె.హలీం భాష ఆదేశాల మేరకు తాడేపల్లి పట్టణంలోని డెవలప్ నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో బుధవారం జెసిబితో మురుగు కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించారు. పట్టణంలో ఎక్కడైనా ప్రజలకు మురుగు వల్ల అసౌకర్యంగా ఉంటే ప్రధాన కాలువలతో పాటు, చిన్న కాలువలులో పూడికతీయుట మరియు షిల్టు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. నగర ప్రజలు ఏవైనా పారిశుధ్య సమస్యల పరిష్కార చర్యల కొరకు నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్ సెంటర్ (7093912653, 08645-295192) నెంబర్లకు సమాచారం తెలిపితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

30న పోస్టల్ బీమా ఏజెంట్ల నియామకానికి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పోస్టల్ డివిజన్ పరిధిలో జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాల కోసం కమిషన్ బేసిస్‌పై ఏజెంట్లుగా పనిచేయటానికి పదవ తరగతి, ఇంటర్ అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తపాలా శాఖ గుంటూరు డివిజన్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు స్థానిక చంద్రమౌళి నగర్‌లోని పోస్టాఫీసు ప్రాంగణంలో ఉన్న సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని అన్నారు. ఎంపికైన అభ్యర్థులు రూ.5వేలు సెక్యూరిటీ డిపాజిట్‌గా, 5 సంవత్సరాల నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్స్ రూపంలో పూచికత్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏజెన్సీ రద్దు చేసుకున్న సమయంలో డిపాజిట్‌ను వడ్డీతో సహా తిరిగి చెల్లించటం జరుగుతుందన్నారు. ఇతర వివరాల కోసం 0863-2255978, 2255078 నంబర్లలో సంప్రదించాలన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

గుంటూరు నగరంలో జూలై 23, 24, 25 తేదీలలో జరిగే ఎపి భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం నగర గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోరుతూ స్థానిక మణిపురం గేటు, నవభారత్ సెంటర్, ఆర్టీసీ కాలనీ కార్మికుల అడ్డాల వద్ద కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఏడు సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కరోనా సమయంలో రెండేళ్లపాటు పనులు లేక, మరోవైపు ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇసుక కొరత కారణంగా అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను వైసీపీ ప్రభుత్వం నవరత్నాలకు ఉపయోగించడం వలన భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, పెండింగ్‌లోని క్లెయిమ్స్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నేటికీ సంవత్సరం పూర్తయిన హామీ అమలు కాలేదు అన్నారు. దీని వలన బోర్డులో నిధులు ఉన్న కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా సమస్యలపై మహాసభల్లో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు నక్క మస్తాన్, మేస్త్రీలు యల్లమంద, శివ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

తిరుపతయ్యను అభినందిస్తున్న లావు రత్తయ్య

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థి కనపర్తి తిరుపతయ్యకు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వీసీ ప్రొఫెసర్ పీ.నాగ భూషణ్ బుధవారం తెలిపారు. తిరుపతయ్య 'చానెల్ ఎస్టిమేషన్ ఇన్ 5జీ మాసివ్ ఎంఐఎంవో యూజింగ్ డీఎల్ టెక్నిక్స్' అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేశారు. ఈ విద్యార్థికి ప్రొఫెసర్ డాక్టర్ వై.రవి శేఖర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన తిరుపతయ్యను విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ నాగభూషణ్, డీన్‌లు, అధ్యాపకులు అభినందించారు.

తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు : అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు టెండర్ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తిచేయాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 57, 1, 3వ డివిజన్లలో రూ.85.8 లక్షలతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ప్రజావసరాల దష్టిలో పెట్టుకొని స్థానిక శాసనసభ్యుల ప్రతిపాదనల మేరకు పలు అభివ్రుద్ధి పనులు చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గుంటూరు నగరంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నా మన్నారు. అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు నిర్దేశిత సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచేయాలన్నారు. నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్లపైకి వర్షపు నీరు నిలుస్తూ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటిని దష్టిలో అవసరమైన ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగర పాలక సంస్థలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శివారు కాలనీలలో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతనంగా డ్రైన్లు, రోడ్లు నిర్మించటానికి శంకుస్థాపనలు చేశామన్నారు. సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్.సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఈ.ఈ సుందర్రామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసం రాజీలేకుండా కృషి

జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

వినతిపత్రం అందచేస్తున్న రాజధాని మహిళలు

మహిళల భద్రత, హక్కుల పరిరక్షణతోపాటు, దాడులకు గురైన బాధిత మహిళలకు న్యాయం జరిగేలా, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు అమలు జరిగేలా జాతీయ మహిళా కమిషన్ రాజీ లేకుండా కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ కార్యాలయంలో డాక్టర్ అర్చనా మజుందార్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజతో కలసి మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో మహిళలు అందించిన ఫిర్యాదులపై విచారణ చేశారు. తూర్పుగోదావరి, కాకినాడ, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాలకు సంబంధించి జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదులు అందించిన బాధితులతో సంబంధిత పోలీస్ విచారణ అధికారులు, నోడల్ అధికారులు, న్యాయ సేవాధికార సంస్థ లాయర్లు, సంక్షేమశాఖ అధికారులతో అర్చనా మజుందార్ విచారణ చేసి, పరిష్కారం దిశగా అవసరమైన సూచనలు అందించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరంన్నర కాలంగా వివిధ జిల్లాల నుంచి జాతీయ మహిళా కమిషన్‌కు అందిన ఫిర్యాదులలో లోక్ అదాలత్ తరహా మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా 2024-25 సంవత్సరానికి సంబంధించి 60 ఫిర్యాదులను బుధవారం విచారణ చేస్తున్నామన్నారు. కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదులలో ఎక్కువుగా గృహహింస, సైబర్ నేరాలు, వరకట్నం మరణాలు, లైంగికదాడులు, హత్యలు, అత్యాచారయత్నాలు, హత్యాయత్నాలు తదితర కేసులు ఉన్నాయన్నారు. అదే విధంగా పోలీసుల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, విచారణ ఆలస్యం అవుతుందని, నిందితులను అరెస్ట్ చేయట్లేదని, సరైన సెక్షన్లు నమోదు చేయట్లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. పాలకులు ఎవరు ఉన్నా మహిళల రక్షణకే జాతీయ మహిళా కమిషన్ పనిచేస్తుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు ఏళ్లలో అమరావతి మహిళలపై జరిగిన దాడులపై అప్పుడే జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించటం జరిగిందని, అప్పుడు కమిషన్ నుంచి వచ్చిన అధికారులు సక్రమంగా విచారణ చేయలేదన్నారు. ఆయా ఫిర్యాదులను తిరిగి రీ ఓపెన్ చేసి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మద్యం, గంజాయి వంటి మత్తుపదార్థలు వలన మహిళలపై దాడులు జరుగుతున్నాయని, గత ఐదేళ్లలో వీటిని అరికట్టేదిశగా చర్యలు తీసుకోవటంతో గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే 15 శాతం మహిళలపై దాడులు తగ్గాయన్నారు. మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్‌కు రాజధాని ప్రాంత మహిళా రైతులు అమరావతి మహిళలపై చేసిన అవమానకరమైన వాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. తొలుత డాక్టర్ అర్చనా మజుందార్‌కు జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, రాష్ట్ర మహిళా, మిషన్ శక్తి అసిస్టెంట్ డైరెక్టర్ కే.ఎల్.ఆర్.కుమారి , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్ఞాన ప్రసూన , సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చెన్నయ్య , రాష్ట్ర మహిళా కమిషన్ లీగల్ కౌన్సిలర్ పూజిత, ఒన్ స్టాప్ సెంటరు లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మి, న్యాయసేవాధికార సంస్థ తరుపున కట్టా కాళిదాసు, పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలతో సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

మహిళల రక్షణకే జాతీయ మహిళా కమిషన్ పని చేస్తుందని, మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి ఎప్పుడైనా 24 గంటలు హెల్ప్‌లైన్ లేదా మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలక్టరేట్‌లోని ఎస్. ఆర్.శంకరన్ హాల్‌లో డాక్టర్ అర్చన మజుందార్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, జేసీ ఏ.భార్గవ్‌తేజ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , డిఆర్ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి, ఆర్డిఓ శ్రీనివాస్ డ్వాక్రా సంఘాల సభ్యులు, ఐసిడిఎస్, ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సామాజిక , ఆర్థిక అంశాలు కాపాడానికి మహిళా కమిషన్ వుందని, మహిళలపై గృహ హింస, లైంగిక హింస, వరకట్నం, హత్యాయత్నాలు జరుగుతున్నాయన్నారు. మహిళలు తమ హక్కులను కాపాడుకొనడానికి జాతీయ మహిళా కమిషన్ కు హెల్ప్ లైన్ , మెయిల్ , మొబైల్ ఫోన్ ద్వారా కాని తెలియజేయవచ్చన్నారు. సమావేశంలో రాష్ట్ర మహిళా, మిషన్ శక్తి అసిస్టెంట్ డైరెక్టర్ కే.ఎల్.ఆర్.కుమారి , పీడీ డీఆర్డీఎ విజయలక్ష్మి , పీడీ మెప్మా విజయలక్ష్మి డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి అధికారులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఘనంగా యోగా డే

యోగాతో పరిపూర్ణమైన మానవులుగా ఎదగవచ్చు

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచ శాంతిని కాపాడటానికి యోగా ఒక సన్మార్గమని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో భాగంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో బుధవారం ఘనంగా యోగా వేడుకలు జరిగాయి. గుంటూరు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, యూనివర్సిటీ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి మాట్లాడుతూ.. యోగా మన దినచర్యలో భాగంగా చేపట్టాలని సూచించారు. యోగాతో పరిపూర్ణమైన మానవులుగా తయారవుతారని ప్రపంచానికి ఒక సంకేతాన్ని పంపించాలని కోరారు. శారీరక దారుఢ్యం తో పాటు, మానసిక ఉత్తేజాన్ని అందించుటలో యోగా దోహదపడుతుందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే వ్యాయామం, యోగా, నడక వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో శారీరక, మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత పెంపొందించే సమగ్ర వ్యవస్థగా యోగా దోహదపడుతుందన్నారు. జీవితంలోని ఒత్తిళ్లను ఎదుర్కోవడానికి సమర్థవంతమైన సాధనముగా యోగ ఆసనాలు ప్రయోజనకరముగా ఉంటాయని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు యోగా చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు మాట్లాడుతూ ఆధునిక జీవితంలో ఒత్తిడి అంతర్లీనంగా దాగి ఉందని, యోగాతో ఒత్తిడినీ తగ్గించుకొని సంతప్తికరమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. వర్సిటీ యోగ శిక్షకురాలు ఏ. రాధిక ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది యోగాసనాలు చేపట్టారు. అనంతరం యోగా ప్రతిజ్ఞతో పాటు, దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దఢ నిర్ణయం తీసుకుందామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. గణేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజ, వర్సిటీ రెక్టార్ ఆచార్య కే. రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య రాంజీ, గుంటూరు ఆర్డీవో కృష్ణ కాంత్ లతోపాటు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అకాడమిక్ అడ్వైజరీ ఆచార్య జి రోశయ్య, వర్సిటీ పాలకమండలి సభ్యులు ఆచార్య సుమంత్ కుమార్, ఆచార్య జగదీష్ నాయక్, వర్సిటీ మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

21న పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌లో యోగా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21న జిల్లా స్థాయి యోగా కార్యక్రమం స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్(ఇంచార్జి) చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 21న ఉదయం 5.30 గంటలకు జిల్లాస్థాయి యోగా కార్యక్రమంలో కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. నగర ప్రజలు, యోగా శిక్షకులు, సాధకులు, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.